# పెద్దముభారక్‌పూర్ సర్పంచ్ ఆత్మ హత్య

సిర్గాపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలంలోని పెద్దముభారక్‌పూర్ గ్రామానికి చెందిన ప్రస్తుత సర్పంచ్ దిగంబర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్లితే ఎస్.ఐ. నారాయణ కథనం ప్రకారం పెద్దముభారక్‌పూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ దిగంబర్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఆయన గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్ణాటకలోని బీదర్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. చికిత్స పొంది నప్పటికీ ఆరోగ్యం కుదుట పడలేని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. ఆయన జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో దులానికి ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. పోస్టు మార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ.నారాయణ తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## మల్లన్న ఆదాయం రూ. కోటి పైనే..



కొమురవెల్లి మల్లికార్జున స్వామి హుండీలను లెక్కిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త) : కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీల లెక్కింపు సేవా సమితి సభ్యుల అధ్వర్యంలో లెక్కించారు. 29 రోజుల హుండీల ఆదాయం లెక్కించగా రూ.1,08, 62, 138,00 నగదు ఆదాయం వచ్చింది. కాగా బంగారం 88 గ్రాములు, వెండి 13.500 గ్రాములు, బియ్యం 2700 కిలోలు, విదేశీ నోట్లు 30 వచ్చాయి. అలయ ఈవో బాలాజీ, అలయ చైర్మన్ గీస బిక్షపతి, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు సౌజన్యరెడ్డి, స్వప్న, బుచ్చిరెడ్డి, కాసర్ల కనక రాజు, సిద్ది లింగం, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.



బిసి స్టడీ సర్కిల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నిరుద్యోగ్య యువతకు ఉద్యోగాలలో స్థిరపడడానికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి నాణ్యమైన ఉచిత శిక్షణను అందిస్తుందని..శ్రద్ధతో క్లాస్‌లను విని క్రమశిక్షణతో కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని ధైర్యంతో సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ పొందుతున్న గ్రూప్-2, ఎస్ఐ, కానిస్టేబుల్ 75 రోజుల పాటు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్‌లో సౌకర్యాలు, శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగ సాధనకు కొన్ని మెలకువలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి సరోజ, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణదయాసాగర్, అధ్యాపకులు, స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెల్లండి

**హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి**



మాట్లాడుతున్న బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి

హుస్నాబాద్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని బిజెపి నేత రాష్ట్ర మాజీ హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు.గురువారం రోజున బిజెపి అధిష్టానం పిలుపు మేరకు ఈనెల10 నుండి 25 వరకు నిర్వహించనున్న ప్రజా గోస..బీజేపీ బరోసా కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 306 బూత్‌లకు మూడు బూత్‌లకు ఒక్క శక్తి కేంద్రాలుగా ఏర్పాటు చేసి 102 శక్తి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్దమైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 11వేల సభలు నిర్వహించాలని అదిస్టానం కార్యచరణ రూపొందించిందన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేంద్రంలో ప్రధానీ మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంతో పాటు బిఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ఈ కార్యక్రమం ద్వార వివరించాలన్నారు. వచ్చే ఎనిమిది నెలలు కష్టపడితే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఎవరూ ఆపలేరన్నారు.టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణకు బంధం తెగిపోయిందని,అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ అని కొత్త దుకాణం ప్రారంభించారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కోకన్వినర్ జనగామ వేణుగోపాల్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్,మ్యాదరబోయిన వేణుయాదవ్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి,రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి బొమ్మగాని సతీష్,నాయకులు సమ్మయ్య,రాంప్రసాద్, రాజు, మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి : డిఎస్పీ



సంగాయపల్లిలో మాట్లాడుతున్న డిఎస్పీ యాదగిరి రెడ్డి

చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో ఎవరైన అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధి సంగాయపల్లి గ్రామంలో డిఎస్పీ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాటికి సరైన పత్రాలను సమర్పించి వాహనాలను తీసుకోవాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు సంచరించినా కాని, గుర్తు తెలియని వాహనాలు కలిగి ఉన్నా అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన వాహనాలు కానీ, ఏ ఇతర అనుమానాస్పద సంఘటనలు, పరిసర ప్రాంతాలలో కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ప్రమాదవశాత్తు ఏదైన ప్రమాదం జరిగితే మీ కుటుంబ రోడ్డున పడుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్‌లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ వాహనాలను బీమా చేయించుకోవాలని, తక్కువ ధరకే వాహనాలు అమ్ముతున్నామని వస్తే ఎట్టి పరిస్థితుల్లో వాటిని కొనుగోలు చేయవద్దని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు.రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్, పేట సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

### గణపతి పూజల్లో పాల్గొన్న కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి 9,ప్రభాతవార్త:** శ్రీజ్యోతిర్‌వాస్తు విద్యాపీఠంలోని మహాశివరాత్రి సైకిత లింగార్చన మహోత్సవంలో భాగంగా గణపతి పూజలు నిర్వహించారు.కలెక్టర్ ఎ.శరత్,డసిసిబి ఉమ్మడి మెదక్‌జిల్లా ఉపాధ్యాక్షులు పట్నం మాణిఖ్యం, అలయ వ్యవస్థాపకులు మహేశ్వర సిద్దాంతి,ఐ.సి. మోహన్‌లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకు లు అతిథులకు అలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# రచ్చకెక్కిన మున్సిపల్ పాలకవర్గం

**-మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మాణం**

**కలెక్టర్‌కు అవిశ్వాస పత్రం అందజేత**



జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణం అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

**గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** సాక్షాత్తు ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గమైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీలో చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు తీర్మాణ పత్రం అందజేశారు. ఇదిలా ఉండగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావుల సహకారంతో గత మూడు సంవత్సరాల క్రితం చైర్మన్‌గా ఎన్‌సి. రాజమౌళిని అధిష్టానం నియమించింది. ఆదినుండే మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఒకరిద్దరు కౌన్సిలర్లు అసమ్మతితోనే ఉంటూ పాలన కొనసాగిస్తున్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గంలో ప్రతిసారి ఏదో ఒక చర్చతో రచ్చకెక్కు తున్నారు. పాలకవర్గ సభ్యులకు చైర్మన్ మధ్య సయోధ్య లేకపోవడంతో ఒకటి రెండు సార్లు మంత్రి హరీష్‌రావు వద్దకు కూడా వెళ్లి వారి గోడును విన్నవించుకున్నప్పటికీ మంత్రి సర్దిచెప్పి మున్సిపల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజాప్రతినిధుల మధ్య సయోధ్యతో పనిచేయాలని సూచించారు. అయినా పాలకవర్గం చైర్మన్‌కు మధ్య సయోధ్య కుదరకపోవడంతో గత వారం రోజుల నుండి ఒకరిద్దరు కౌన్సిల్ సభ్యులు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి వెళ్ళి సంతకాలు సేకరించి అందరు కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌కు తీర్మాణ పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో 2వ వార్డు కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య, 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, 5వ వార్డు కౌన్సిలర్ శీర్ల శ్యామల మల్లేశం, 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, 7వ వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, 9వ వార్డు కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్, 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, 13వ వార్డు కౌన్సిలర్ షహనాజ్‌బేగం సమీర్, 14వ వార్డు కౌన్సిలర్ అల్వాల బాలేష్, 19వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజుతో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు ఉన్నారు. అనంతరం కౌన్సిలర్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అవినీతికి పాల్పడ్డాడని, తమ వార్డుల్లో అభివృద్ధిని అడ్డుకుంటూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ అవినీతి తప్ప అభివృద్ధిపై దృష్టి సారించడంలేదని తమ వార్డుల్లో అభివృద్ధి చేసుకుందామనుకుంటే మాకు సహకరించడంలేదని, అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే అందరం కలిసి మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై అవిశ్వాస తీర్మాణం జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవిశ్వాస తీర్మాణాన్ని అసెంబ్లీలో జరిగిన సమావేశంలో మూడు సంవత్సరాల జిఓను తొలగించి నాలుగు సంవత్సరాలకు అవిశ్వాస తీర్మాణం పెట్టేలా చేసిన సంగతి అందరికి తెలిసిందే. అలాంటప్పుడు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఇలాంటి కథనాలు ఎందుకు బయటకు తీస్తున్నారో ఎవరికి అర్థం కావడంలేదని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్రానికి సిఎం కెసిఆర్ నియోజకవర్గం, జిల్లా మంత్రి హరీష్‌రావులు అండగా ఉండగా పాలకవర్గ సభ్యులు, చైర్మన్‌ల మధ్య సయోధ్య లేకపోవడం ఏమిటని గుసగుసలు వినబడుతున్నాయి. గజ్వేల్ ఒక రోల్‌మోడల్‌గా ఉందని, గజ్వేల్‌లో ఏసంఘటన జరిగినా రాష్ట్రం మొత్తం విస్తుపోయే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

### చైర్మన్ రేసులో ఇద్దరు?

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు ఇద్దరు కౌన్సిలర్లు రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందనరవీందర్, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిపై అవిశ్వాసం పెట్టి ఇద్దరు కౌన్సిలర్లలో ఎవరో ఒకరు చైర్మన్ అయ్యేందుకు తోటి పాలకవర్గ సభ్యులు పావులు కదుపుతున్నారు.

# పరిశ్రమలకు గడువులోపే అనుమతులివ్వాలి

**కలెక్టర్ అధికారులకు ఆదేశాలు**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త: టీఎస్ ఐపాస్ విధి విధానాలు, మార్గదర్శకాలకు అనుగు ణంగా పరిశ్రమలు నెలకొల్పుటకు పెట్టుకున్న దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ, ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకాలను అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్ ఐపాస్ క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పరిశ్రమలు నెలకొల్పుటకు ఒక మాసం లోగా అనుమతులు మంజూరు చేయాలని ఉండగా 9 దర ఖాస్తులు కూడా వివిధ శాఖల్లో గడువు లోపటే ఉన్నాయన్నారు. ప్రధానంగా కాలుష్య నియంత్రణ మండలి, టీఎస్ఐ ఐసీ, విద్యుత్, హెచ్ఎండీఏ, డీటీసీపీ శాఖలలో క్లియరెన్స్, ఆమోదం నిమిత్తం ఆ దరఖాస్తులను పెండింగ్‌లో ఉన్నాయని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తమ స్థాయిలో పెండిం గ్‌లో లేకుండా గడువు లోగా క్లియరెన్స్ చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా టీ-ప్రైడ్ కింద 8 మంది ఎస్సీ, 14 మంది ఎస్టీ లబ్ధిదారులకు 35 శాతం సబ్సిడీతో 60 లక్షల 73 వేల రూపాయల విలువ గల వాణిజ్య వాహ నాలు లబ్ధిదారులకు అందించుటకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఖాదీ బోర్డు, ఖాదీ కమీషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉపా ధి హామీ పథకం క్రింద 75 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్వయం ఉపాధి పథకం క్రింద యూనిట్లు నెలకొ ల్పాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 51 యూనిట్లు మంజూ రు చేశామని అన్నారు. మిగితా యూనిట్లు కూడా మార్చి లోగా గ్రౌం డింగ్ అయ్యేలా బ్యాంకు అధికారులతో సమన్వ యం చేసుకోవలసందిగా సూచించారు. అదేవిధంగా బ్యాంకర్లు కూడా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా బలోపేతానికి ఉత్సాహవంతులైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పంపాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, ఖాదీ బోర్డు రీజనల్ అధికారి సంతోష్, ఖాదీ కమీషన్ నోడల్ అధికారి విష్ణుమూర్తి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, బీసీ అభివృద్ధి అధికారి కేశూరం, హెచ్ఎండీఏ ప్లానింగ్ అధికారి నీలిమ, టీఎస్ఐఐసీ లయజం అధికారి నజీబ్ అహ్మద్, కాలుష్య నియంత్రణ మండలి నుండి గౌతమి, గ్రౌండ్ వాటర్ శాఖ నుండి లావణ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.



దీక్ష విరమింపజేసి మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా

**ధరణితో భూములకు రక్షణ లేకుండా చేసిన ఘనత**

## బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

**మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా**

తొగుట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : ధరణి తెచ్చి భూములకు రక్షణ లేకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తొగుటలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తొగుట సమస్యలపై చేపట్టిన ఒక్క రోజు దీక్షా కార్యక్రమంలో అయన పాల్గొని దీక్ష నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తండ్రి బాటలో తనయుడు శ్రీనివాస్‌రెడ్డి నడుస్తున్నాడని గత 8 రోజులుగా మండ వ్యాప్తంగా ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు. సమస్యల సాధన దిశగా అయన అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నాయన్నారు. పేదలకు భూములు పంపిణీ చేయడంతో పాటు ఇండ్లు కట్టిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మండలంలో భూ నిర్వాసితులకు నేటీకి నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తొగుటలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్వర్గీయ ముత్యంరెడ్డి హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మండలంపై పూర్తిగా వివక్ష చూపుతున్నాయన్నారు. సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాక ఎందుకు అభివృద్ధి చెందడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, భవానిరెడ్డి, బొమ్మల యాదగిరి, గాందారి నరేందర్‌రెడ్డి, అక్కం స్వామి, విజయ్‌రెడ్డి, తిరుపతి, నర్సింలు, మైపాల్‌రెడ్డి, నరిసింహులు, దామోదర్, అఖిల్‌గౌడ్, ఉప్పలయ్య, బాల్‌రెడ్డి, స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 100 రోజుల్లో నాలుగు లక్షల 70 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు 40 బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో 17 నుంచి 18 సంవత్సరాల వయసు గల యువతి, యువకుల వివరాలను ఇవ్వాలని ఎంపిఓ లక్ష్మీకాంత్‌రెడ్డిని ఆదేశించగా అన్ని గ్రామాల వివరాలు అందుబాటులో లేవని ఎంపిఓ సమాదానం చెప్పడంతో కలెక్టర్ ఎంపిఓపై ఆగ్రహంతో అక్షింతలు చల్లారు. సాయంత్రం లోపు అన్ని గ్రామాల వివరాలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ శివారులో నిర్వహిస్తున్న నర్సరీకి చేరుకుని మొక్కలను పరిశీలించారు. ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని పేర్కొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మిస్తున్న నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, మండల ప్రత్యేక అధికారి భీమయ్య, సిహెచ్ఓ చందర్, ఉప సర్పంచ్ బాలరాజు, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపిడిఓ జగదీశ్వర్ చారి, కార్యదర్శి నయామ్ తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి మందలించడంతో..

## యువకుడి ఆత్మహత్య

**బెజ్జంకి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :** చెడు వ్యవసనాలకు అలవాటు పడిన కొడుకునే తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై యువకుడు అత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని నర్సింహులపల్లె గ్రామంలో జరిగింది. శరత్(16) అనే యువకుడు తరుచుగా మద్యం సేవిస్తూ చెడు వ్యవసనాలకు అలవాటు పడ్డాడని పద్ధతి మార్చుకోవాలని పలు మార్లు తం డ్రి చెప్పిన వినక పోవడంతో బుధవారం మందలించగా మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మం దు సేవించడంతో జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించడంతో పరిస్థితి విషమించడంతో మృతి చెం దినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జాబ్ మేళాకు తరలివచ్చిన విద్యార్థులు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రతిభా డిగ్రీ కళాశాలలో గురువారం మ్యాజిక్ బస్సు డాట్ కం వారి అధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 532 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ జాతీయ అంతర్జాతీయ ఐటీ కంపెనీలుతో పాటు జాతీయస్థాయి బ్యాంకులు వచ్చాయి. ఇందులో 134 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల కోసం నిర్వహించిన జాబ్ మేళాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బగళాముఖి శక్తిపీఠం ఈ ప్రాంత ప్రజల అదృష్టం

**మాధవానంద సరస్వతి స్వామి**



భక్తులకు ప్రవచనాలు బోధిస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

**శివ్వంపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తిపీఠంగా నెలకొల్పబడ్డ శ్రీ బగళాముఖి అమ్మవారి మహోత్సవాలు రెండవ రోజు గురువారం వైభవంగా జరిగాయి. ఈ ప్రాంతంలో శ్రీ బగళాముఖి శక్తిపీఠం నెలకొల్పాలనే సంకల్పం శాస్త్రుల వెంకటేశ్వర శర్మ అదృష్టమని మాధవానంద సరస్వతి స్వామి అభిప్రాయపడ్డారు. శక్తిపీఠానికి స్థల దాతలైన పబ్బా రమేష్ కుటుంబాన్ని మాధవానంద సరస్వతి స్వామి ఈ సందర్భంగా ఆశీర్వదించారు. ఉదయం నుండి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ధాన్యాది వాసం, జల దివాసం, షెయ్యాది మాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వెంకటేశ్వర శర్మ, పబ్బా మహేష్‌గుప్త, శివకుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి పలు విషయాలపై ప్రవచనాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు మాధవానంద సరస్వతి స్వామి ఆశీర్వచనాలు పొందారు. హాజరైన వారందరికీ ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, భానుప్రకాష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం ట్రస్టు సభ్యులు వెంకటేశ్వరశర్మ, పబ్బా మహేష్‌గుప్త, న్యాయవాది శివకుమార్‌గౌడ్, చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజేయ శర్మ తదితరుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య ధ్వజ స్తంభం ప్రతిష్టాపన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ దంపతులు, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసచారి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేశం, ఆత్మక కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు నాయిని వేణుగోపాల్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, వంజరి కొండల్, లక్ష్మీనర్సయ్య, షేక్ అలీ, గౌరీశంకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల సంతోష్ గుప్త, బీజేపీ సీనియర్ నాయకులు సింగాయిపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి

### బిజెపి నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిజెపి రాష్ట్ర సూచన మేరకు ఈనెల 10 నుంచి 25 వరకు స్ట్రీట్ కార్నర్ సమావేశాలు జిల్లాలోని అన్ని మండలాల్లోగల శక్తి కేంద్రాల్లో నిర్వహించి పార్టీ సత్తా, శక్తి చాటి చెప్పాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట పాలక్ దేశ్‌పాండే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని బిఆర్ఎస్‌ను ఎదుర్కొనేది బిజెపినని తెలిపారు. సిఎం కెసిఆర్‌ను గద్దె దించేవరకు బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అంజన్ కుమార్, మోహన్‌రెడ్డి, ఉపేందర్‌రావ్, రామచ ంద్రం, శ్రీనివాస్‌యాదవ్, మల్లేశం యాదవ్, నరేష్,వెంకటేశం, శివకుమార్, వివిధ మండలాలల పార్టీ అధ్యక్షులు, జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ వేడుకలు



దామరకుంట పాఠశాలలో కేక్ కట్‌చేస్తున్న పిఆర్‌టియు నేతలు

**మర్కుక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను మండల పరిధిలోని దామరకుంట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ హాజరయ్యారు. అనంతరం శశిధర్‌శర్మ మాట్లాడుతూ సామల యాదగిరి 1971 ఫిబ్రవరి 9న పంచాయతీరాజ్ టీచర్స్ కోసం స్థాపించారని, ఇదే రోజు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి జన్మదినం కాగా కేక్ కట్‌చేయ దం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్‌టియు అని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్.లక్ష్మినారాయణ, రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు, షాబొద్దీన్, రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు వైఎన్.రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కేశవరెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్ధరాజ్‌పూర్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన హనుమాన్ దేవాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 4వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం



కంటి వెలుగు శిబిరంను ప్రారంభిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన శివకుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేద ప్రజల బాగు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో దేశంలో విప్లవాత్మక మార్పులు తేవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మెప్మా అధికారి సరిత, వైద్య సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

### బిసి సంక్షేమ అధికారి సరోజన



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న సరోజన

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ అధికారి సరోజన అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అమె సందర్శించారు. అనంతరం అమె మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరు చికిత్సలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి షమీన, సిహెచ్‌ఓ లింగమూర్తి, ఎంపిఓ జహీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి ఫహీం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతి సగర్వంగా చెప్పుకునే వీరుడు ఛత్రపతి శివాజీ

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** భారతజాతి సగర్వంగా చెప్పుకునే వీరుడు ఛత్రపతి శివాజీ అని చత్రపతి శివాజీ సేన సభ్యులు అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని గురువారం అవిష్కరించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భారత వీరత్వానికి ప్రతిగా నిలిచిన యోధుడు చత్రపతి శివాజీ అన్నారు. మొగల్ సామ్రాజ్యానికి పతనాన్ని శాసించి, మరాఠా సామ్రాజ్యం వెలుగుల్ని విస్తరింపజేసిన వీరుడని గుర్తు చేశారు.నేటీ యువత గుండెల్లో ఎప్పటికీ పౌరుష అగ్నిని రగిలించే దక్సూచి శివాజీ అన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవి, బాల్‌రెడ్డి, బాగులు, శ్రీహరి,గోపాల్, యాదగిరి, నవీన్, ఉప్పలయ్య, కృష్ణ, కిషన్, నారాయణ , వెంకటేష్, స్వామి, కుమార్, శ్రీనివాస్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న దృశ్యం



బేగంపేట విద్యుత్ కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న రైతులు



చేప్యాలలో విద్యుత్ కోతలను నిరసిస్తూ రాస్తారోకో చేస్తున్న రైతులు

# విద్యుత్ ఉప కేంద్రం ఎదుట రైతుల ధర్నా

**బెజ్జంకి/మిరుదొడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** నిర్దిష్టమైనసమయంలో విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ కోతలవల్ల వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని గురువారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రైతులు బేగంపేటలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట ధర్నాకు దిగారు. రైతుల ధర్నాకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెబుతున్న నాయకులు ప్రస్తుతం విద్యుత్ సరఫరా తీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు మొగిపురుగు అశించిన వరిపైరును ఆరబెట్టగా ఇప్పుడు నీరును అందించాలంటే విద్యుత్ కోతల వలన సరైన సమయంలో నీరు అందించలేకపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఇరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెప్పే మాటాలకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేస్తున్న చేతలకు పొంతన లేకుండా పోతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండి ముఖం పడుతున్నాయని రైతులు అందోళనకు దిగారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చేప్యాల చౌరస్తా వద్ద రైతులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. గంటన్నరపాటు రైతులు అందోళనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోతలు విధించకుండా వ్యవసాయ రంగానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు.8 నుంచి 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడంలో పంటలు ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ అధికారులు వచ్చి హామీ ఇచ్చేవరకు కదిలేదిలేదని మొండికేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు అందోళనకారుల వద్దకు చేరుకొని నచ్చజెప్పి శాంతింపజేశారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## ఆరోగ్య కేంద్రం సందర్శన

**బెజ్జంకి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జార్జ్ ఇనిస్టిట్యూట్ అఫ్ వరల్డ్ సభ్యులు సందర్శించగా మండల వైద్యాధికారి డాక్టర్ వినోద్ బాబ్జి ప్రభుత్వ అసుపత్రిలో అందిస్తున్న సేవలు, ఆరోగ్యం పట్ల ప్రజలకు కలిపిస్తున్న అవగాహన సదస్సుల వివరాలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సురక్షితమైన ఆరోగ్యం కోసం అందిస్తున్న పలు సేవల వివరాలను వారికి తెలియజేశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం : సర్పంచ్



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కరుణాకర్

**వర్గల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధియే సిఎం కెసిఆర్ లక్ష్యమని అవుసులోనిపల్లి గ్రామ సర్పంచ్ గుర్రాల కరుణాకర్ పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని అవుసులోనిపల్లి గ్రామంలో గురువారం రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నూతనంగా ఏర్పడిన తమ గ్రామానికి రూ.40 లక్షల నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తమ గ్రామాన్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతో తమ గ్రామం అభివృద్ధి జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసులకు భయపడే ప్రసక్తి లేదు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలను మున్సిపల్ వాహనంలో తరలిస్తున్న విషయమై ప్రశ్నించినందులకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టారని..కేసులు పెట్టినంత మాత్రన బయపడే ప్రసక్తి లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), డిసిసి ఒబిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, డిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరిలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ మున్సిపల్‌కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనంలో 18 యేండ్లలోపు విద్యార్థులను కంటి వెలుగుకు కిక్కిరిసిన వాహనంలో తరలించినందుకు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సుప్రియలపై కేసు నమోదు చేయాలని పట్టణ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 18 యేండ్లు పై బడిన వారు కంటి వెలుగులో కంటి చికిత్సలు చేసుకోవాలని ప్రభుత్వం చెబుతుంటే 18 యేండ్లలోపు విద్యార్థులను మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనంలో కిక్కిరిసి తరలించినందుకు ప్రశ్నిస్తే కేసులు బనాయించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసులకు బయపడారని తెలిపారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కలిముద్దీన్, మాలిక్, సతీష్‌గౌడ్, బిక్షపతి, సాయి, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోరుమోటారుకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## వర్ధరాజులస్వామి ఆలయానికి బోరుమోటార్ అందజేత

**మర్కుక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం వర్ధరాజ్‌పూర్ గ్రామంలో రెండవ కంచిగా పిలువబడే వర్ధరాజులస్వామి ఆలయానికి గురువారం మూడుచింతలపల్లి ఎంపిపి హారిక మురళియాదవ్ ఆలయంలో నీటి సమస్య తీర్చడానికి రూ.30 వేల విలువైన బోరుమోటార్‌ను సర్పంచ్ అప్పాల ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఆలయంలో నీటి సమస్యను తెలుసుకొని రూ.30వేల విలువైన బోరుమోటార్ అందించినందుకు ఎంపిపి హారిక మురళియాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి వర్ధరాజులస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సెర్ఫ్ ఉద్యోగులకు ప్రాధాన్యత



సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సెర్ఫ్ ఉద్యోగులు

**వర్గల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సెర్ఫ్ ఉద్యోగులకు ఏప్రిల్ నుండి పే స్కేల్ వర్తింపజేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు బడ్జెట్‌లో ప్రకటించడం హర్షణీయమని ఏపిఎం యాదగిరి తెలిపారు. గురువారం వర్గల్ మండలకేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సెర్ఫ్ ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం పే స్కేల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4వేల మంది ఉద్యోగులకు లబ్ధి జరుగుతుందని తెలిపారు. సెర్ఫ్ ఉద్యోగులకు పే స్కేల్ రావడానికి సహకరించిన మంత్రి హరీష్‌రావు, పిఆర్ అండ్ ఆర్‌డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జెఏసి ప్రతినిధి జి.సుభాష్‌గౌడ్, సిసిలు నర్సింలు, పద్మలత, స్వామి, సాయిలు, విఓఎ లత, గ్రామ సంఘం కోశాధికారి రేణుక, అకౌంటెంట్ లత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

**తొగుట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో అనారోగ్యంతో తుక్కాపూర్ గ్రామానికి చెందిన లగిశెట్టి రాములు మృతి చెందగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సూచన మేరకు గురువారం ఆ పార్టీ నాయకులు బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెరుకు బాల్‌రెడ్డి, చిక్కుడు గోపాల్, స్వామి పాల్గొన్నారు.

## అష్టాకాల నరసింహ రామశర్మ మృతి పట్ల మంత్రి సంతాపం

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రముఖ పండితులు..అష్టావధానిగా సరస్వతి పుత్రుని పేరుగాంచిన అష్టకాల నరసింహ రామ శర్మ గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు అయన మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రముఖ అష్టావధాని..వాస్తు జ్యోతిష్య పండితులు, అధ్యాత్మిక వేత్త నిరాడంబరుడు అష్టకాల నరసింహ శర్మ మరణం ఎంతో బాధాకరమన్నారు. సిఎం కెసిఆర్‌తో పాటు తనకు అత్యంత అత్మీయుడని వారి అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని అనంతసాగర్‌లో గొప్ప సరస్వతి అమ్మవారి అలయాన్ని నిర్మించి సామాజిక సేవగా సమాజానికి స్ఫూర్తినిచ్చారని తెలిపారు. అష్టాకల నరసింహశర్మ జీవితం భావి తరానికి మార్గదర్శకం కావాలన్నారు. అయన మృతి అధ్యాత్మిక, ధార్మిక రంగాలకు, అవదానానికి తీరని లోటు అని వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు.గురువారం పట్టణంలోని నాలుగో వార్డులో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డితో కలసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో కంటి సమస్యలుఉన్న ప్రతీ ఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పెరుక భాగ్యరెడ్డి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, అయూబ్, నాయకులు వాల సవీన్‌రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, యువజన విద్యార్థి సంఘం నాయకులు కామిరెడ్డి క్రాంతిరెడ్డి,గందె చిరంజీవి, రమేష్ నాయక్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతలకు బహుమతులు అందజేత...**

హుస్నాబాద్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి మండలాలకు సంబందించిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పరీక్షను హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న చేతుల మీదుగా బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ రెడ్డి, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్,హుస్నాబాద్, అక్కన్నపేట సైన్స్ ఫోరం అంధ్యక్షులు రమణారెడ్డి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు మనీల పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



సీసీ రోడ్డ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**తొగుట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాన్గల్‌లో రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు. ఎ ంపి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లయ్య, కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం కంటి వెలుగు

### -ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్..జడ్పిటిసి మంగశ్రీనివాస్



కంటి వెలుగు కార్యక్రమంలో ఎంపిపి,జడ్పిటిసి

**అక్కన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ర్ష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం అని ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్,జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌లు అన్నారు.గురువారం రోజున అక్కన్నపేట మండలంలోని మసిరెడ్డితండా గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాతోతు రవినాయక్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోహన్‌నాయక్, కార్యదర్శి రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో పర్యటించిన జలశక్తి అభియాన్ బృందం



దామరకుంటలో చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం దామరకుంట గ్రామాన్ని గురువారం నేషనల్ వాటర్ అవార్డ్స్‌లో భాగంగా గ్రౌండ్ ట్రూటింగ్ కోసం రెస్మా ఎస్ పిళ్లై, సైంటిస్ట్ సి (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ కమీషన్) మరియు కిరుతిక ఎడి (సెంట్రల్ వాటర్ కమిషన్)తో కూడిన నేషనల్ జలశక్తి అభియాన్ బృందం సందర్శించారు. పర్యటనలో భాగంగా పెర్కొలేషన్ ట్యాంకులు, ఎంఐ ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు, ప్లాంటేషన్, హార్టికల్చర్, కూరగాయల పంటలను పరిశీలించి తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పిడి డ్రెడా, డిడిఎల్ డిఆర్‌డిఓ, ఎంపిడిఓ, ఎంపిఓ, ఈసీ, ఏఈ ఇరిగేషన్, టిఏఎస్, పిఎస్ఎస్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలతో రైతులకు అధిక లాభం

**నంగునూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని ఆయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని వల్లపరెడ్డి వంశీధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అధికంగా అయిల్‌ఫామ్ మొక్కలను నాటడడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఆయిల్‌ఫామ్ శుద్ది కర్మాగారాన్ని ఏర్పాట చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారి బాలాజీ, ఎంపిటిసి బెదురు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకులపల్లి వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ రామ్‌రెడ్డి,వ్యవసాయ అధికారి సాయివర ్మ, నాయకులు పల్లపురెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మండలకేంద్రానికి చెందిన చిన్నగల్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఎంపిటిసి సుతారి నరసింహులు గురువారం పరామర్శించి అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనకయ ్య, టిఆర్ఎస్ నాయకులు ధర్మారం బాబు, మల్లయ్య, ఎల్లయ్య, స్వామి, మహేందర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**అక్కన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని కేశనాయక్ తండా పరిధిలోని గొల్లపల్లికి చెందిన బైరి సదయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న వృక్షప్రసాదదాత,బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి ఎస్టిమోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో బాదిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెరుకు సంపత్,కళ్యాణ్ విష్ణు,సుధాకర్,శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి రూ. 15 లక్షల మాఫీ

### మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**అక్కన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని బొడిగపల్లి గ్రామానికిచెందిన చొప్పరి పద్మ క్యాన్సర్‌తో బాదపడుతూ అపోలోఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా 35 లక్షల బిల్లు కాగా కుటుంబ సభ్యులు వారి భూమిని అమ్ముకుని రూ 20లక్షలు కట్టి ఈ విషయాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌కు తెలుపగా ఆయన మంత్రి హరీష్‌రావు, ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి కట్టాల్సిన రూ 15లక్షలను మాఫీ చేయించారు.పద్మ భౌతికదేహాన్ని ఇంటికి చేర్చేందుకు అంబులెన్స్ ఏర్పాటుచేసి మానవత్వాని చాటుకున్నారు.ఈ సందర్భంగా పద్మ కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్థులు ఎమ్మెల్యే సతీష్‌కుమార్,మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నంగునూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రైతులకు కాలువల ద్వారా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఘనపూర్‌లో రంగనాయకసాగర్ కుడి కాల్వ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా మంత్రి హరీష్‌రావు కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు రంగనాయకసాగర్ కుడి కాల్వ ఎల్‌డీ 10, అర్‌ఎం2 పనులను పరిశీలించినట్లు తెలిపారు. పైపులైన్ పనులు త్వరగా పూర్తియ్యేందుకు ఘనపూర్ రైతులందరూ సహకరించాలన్నారు. అయన వెంట ఇరిగేషన్ అధికారులు రాంరెడ్డి ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న దృశ్యం



కార్మికుల పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్న ఎంఇఓ

## బీహార్ కార్మిక చిన్నారులకు పాఠశాలలోకి ప్రవేశం

**-ఎంఇఓ డి అంజయ్య**

**చౌటకూరు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా కర్మాగారాల్లో పనులు చేసుకుంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుల చిన్నారులను పాఠశాలలో ప్రవేశం కల్పించారు. మండలంలోని సూర్‌రెడ్డి, ఇటికాల గ్రామాల శివారులోని ఎమ్మెస్ ఇండస్ట్రీస్, స్పిరిట్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికులు పనులు చేసుకుంటున్నారు. మండల విద్యాధికారి డి అంజయ్య ఆయా కర్మాగారాలకు చేరుకుని వలస వచ్చిన బీహార్ కార్మికులతో, కర్మాగార బాధ్యులతో చర్చించి బడీడు గల చిన్నారులైన 6 మందికి చందన్, సుభాష్, సలోని, బాల్‌కిసన, ఆనంద్, కృషిలను పాఠశాలలో ప్రవేశం కల్పించారు. పాఠశాలలో ప్రవేశం పొందిన చిన్నారులకు దుస్తులు, నోటు, పాఠ్యపుస్తకాలు అందించారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికుల సంతానం 6 నుంచి 14 సంవత్సరాల లోపు ఉంటే యాజమాన్యం బాధ్యత తీసుకుని వారిని సమీపంలోని పాఠశాలల్లో చేర్పించాలని అంజయ్య సూచించారు. ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, బ్రహ్మం, మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మనూర్ పాఠశాలలో భరోసా కార్యక్రమం



భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం బరోసా కేంద్రం సంగారెడ్డి ఆధ్వర్యంలో కేంద్రం కో-ఆర్డినేటర్ దేవి లక్ష్మి సమక్షంలో విద్యార్థులకు నాణ్యమైన జీవితాలకు బరోసా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఫోక్సో చట్టం, ఆకతాయిల వేదింపులు, లైంగిక అవమానాలు, ప్రేమ వివాహాలు లాంటి వాటిని ఎలా ఎదుర్కోవాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ కౌమర దశను ఎదుర్కొంనేందుకు ఎటువంటి జీవన నైపున్యాలను అవర్చుకోవాలన్న దానిపై వివరించారు. మనూర్ పోలీసు ఠాణా ఎస్‌హెచ్‌ఓ లక్ష్మయ్య యాదవ్ పిల్లలకు సెల్ ఫోన్ ద్వార జరుగుతున్న మంచి చెడులపై వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం శాలిని, ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రకాంత్, లక్ష్మణ్, మల్లికార్జున్, దన్సింగ్, రాజు, సంగ్రాం, కిష్టయ్య, చంద్రశేఖర్, భీంరావు, సత్తయ్య, శివలింగం పాల్గొన్నారు.

## రేపు జాతీయ లోక్ అదాలత్

**జహీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తారీఖున ఉదయం 10 గంటలకు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఇరువర్గాల కక్షిదారులు సమ్మతితో రాజీ మార్గం చేసుకోవాలన్నారు. కేసులతో కక్షిదారులు సంవత్సరాల పాటు కోర్టుల చూట్టూ తిరిగాడుతూ తమ సమయాన్ని, డబ్బులను వృదా చేసుకుంటున్నారని, అందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూరి కృష్ణ తెలిపారు.

## ఎంపిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి పూలబొకేను అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** డిల్లిలో ఓబిసి సాధనకై చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని సదాశివపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకేను అందజేశారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి, 9, ప్రభాతవార్త:** గుర్తు తెలియని మహిళ శవం మండలంలోని దిడిగి రిజర్వ్ ఫారెస్ట్‌లో లభ్యమైనట్లు జహీరాబాద్ పట్టణ సిఐ తోట భూపతి పేర్కొన్నారు. సిఐ కథనం ప్రకారం... అల్గోల్ గ్రామానికి వెళ్లే దారిలో గుర్తు తెలియని మహిళ (35 నుంచి 40 సంవత్సరాల వయసు) శవం గుర్తించామన్నారు. మహిళ శరీరంపై బ్లూ జాకెట్ నలుపు ఎరుపు ప్రింటెడ్ చీర ధరించి ఉందన్నారు. ఫారెస్ట్ బీట్ అధికారి మహమ్మద్ అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మహిళను గుర్తించిన వారు స్థానిక పోలీసు ఠాణాలో సమాచారం అందించాలని సిఐ తోట భూపతి వివరించారు.

## రాయితీపై అద్దె బస్సులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసి నందు 10 శాతం రాయితీతో అద్దెకు ఆర్టీసి బస్సులు ఇవ్వడం జరుగుతుందని జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ రజిని కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివాహాది శుభకార్యాలకు, తీర్థ యాత్రలకు వెళ్లే ప్రజలు ఆర్టీసి బస్సులను సద్వినియోగం చేసుకుంటే ప్రయోజనం పొందే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు ఆర్టీసిలో ప్రయాణించి ఆర్టీని పురోభివృద్ధికి ప్రతి ప్రయాణీకుడు తన వంతు సహకారం అందించాలని వినతి చేశారు. అద్దెకు బస్సులు కావాల్సిన వారు స్థానిక డిపోను సంప్రదించాలని రజిని కృష్ణ వివరించారు.

## పనులను పరిశీలించిన డిఈఓ

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కారముంగిలోని పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో కొనసా గుతున్న అభివృద్ధి పనులను గురువారం డిఈఓ నాంపల్లి రాజేష్ పరిశీలిం చారు. పాఠశాలలోని తరగతులను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో పలు విషయాలపై మాట్లాడారు. పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనుల బిల్లులను అందేలా చూడాలని గ్రామ సర్పంచ్ అనిత గుండేరావు డిఈఓకు విరించారు.

## బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్**

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అన్ని రంగా ల్లో అభివృద్ధి సాదిస్తోందని పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ అన్నారు. గురువారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో అన్ని శాఖకు నిధులను కేటాయించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశ పెట్టినబడ్జెట్‌తో రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడం ఖాయ మన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన పాఠశాల భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ నగర్ కాలనీలో బీకే ఫెన్నార్ సంస్థ సహకారంతో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల తరగతి గదులను గురువారం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

# కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన కలెక్టర్



ఇంద్రనగర్ పీహెచ్సీలో కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దృష్టి లోపాలను నివారించాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ గురువారం సందర్శించారు. సంగారెడ్డి లోని ఇంద్ర నగర్ పీహెచ్సీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరాల నిర్వహన తీరును నిశితంగా పరిశీలించారు. ఏ విధంగా నమోదు చేస్తున్నారన్నది, అదే విధంగా కంటి పరీక్షలు చేసుకుంటున్న మహిళలను పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు. కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉన్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరం వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరానికి వచ్చే వారికి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ప్రతి రోజు కనీసం 250 మందికి కంటి పరీక్షలు చేయాలని, బాగా చూడాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు చేయాలని, బాగా చూడాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఇక్కడ కంటి పరీక్షలు చేస్తున్నట్లు ఎవరు చెప్పారు? ఎలా చూస్తున్నారు అంటూ అడిగారు. ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ ఇంటికి వచ్చి చెప్పారని, ఈ రోజు వచ్చి చూపించుకునానని కలెక్టర్ కు తెలిపారు. పైసలు లేకుండా ఫ్రీగా మంచిగా చూస్తున్నారని, తనకు దూరం చూపుకు సంబంధించిన అద్దాలు అవసరమని చెప్పారని, వారంలోగా అద్దాలు రాగానే ఇస్తారని చెప్పినట్లు తెలిపింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా ఇతరులను ప్రోత్సహించాలని కలెక్టర్ వారికి సూచించారు. కలెక్టర్ శరత్ వెంట డాక్టర్ శశాంక్ ఉన్నారు.



పట్టణంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## పట్టణంలో హాత్ సే హాత్ జోడో

**జహీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** భారత దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ పథకాలు, రైతులు ఒకే మారు పంట రుణ మాఫీ, చేపట్టే అభివృద్ధి పనులను వివరిస్తూ గురువారం పట్టణంలోని 1, 2వ వార్డులలో పార్టీ జండాలను ఆవిష్కరించి హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆయా వార్డులలో గడప గడపకు చేరుకుని రాహుల్ గాంధీ సందేశ పత్రాలను అందచేశారు. సిఎం కేసిఆర్ ఎస్‌సి, ఎస్టీ, బిసిలకు మోసం చేశారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ మహిళా కమిటి అధ్యక్షురాలు తాహెరా బేగం, మాజీ కౌన్సిలర్ సుజాత, శేఖర్, నాయకులు జాఫర్, నయూమ్, నశ్రుల్లా ఖాన్, బల్లు నరేష్, యం వీరేశం, నగేష్ పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి**

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పటిష్టతకు బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయపాల్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు రమేష్ యాదవ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ



పుల్‌కుర్తి కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేస్తున్న డిఈఓ నాంపల్లి రజేష్

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను, వంట శాల గదిని, డైనింగ్ హాల్, తరగతి గుదులను డిఈఓ పరిశీలించారు. ఈ సందర్బంగా రాజేష్ మాట్లాడుతూ 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుని మంచి శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్ హన్సరాజ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ బిబి పాటిల్ తదితరులు

## వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలి

**సదాశివపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలని ఆ సంఘం ఫెడరేషన్ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు బిబిపాటిల్, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్, సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, తెలంగాణ వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు తెలిపారు. అనంతరం జాతీయ బిసి కమీషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించారని ఎంపి బిబిపాటిల్ తెలిపారు. త్వరలోనే ఓబిసిలో చేర్చడానికి కృషి చేస్తానని తమకు వీరశైవ లింగాయత్ సమాజం పడుతున్న సమస్యలపై అవగాహన ఉందన్నారు. వారి అభివృద్ధి కొరకు తొందరలో ఓబిసిలో చేర్చడానికి నిర్ణయం తీసుకుంటానని అన్నట్లు ఎంపి బిబిపాటిల్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు ఇప్పెపల్లి నర్సిములు, చంద్రకాంత్‌పాటిల్, నేతి మహేశ్వర్, బాబుపాటిల్, ఎస్ కె పాటిల్, చీలమల్లన్న, మల్లికార్జున్‌పాటిల్, జగదీశ్వర్, శంకర్‌పాటిల్, సిద్దేశ్వర్, బస్వ రాజ్, ఆత్మకూర్ నాగేష్, అడ్వకేట్ శ్రీశైలం, జర్నలిస్టు శివ, శివరాజ్, మల్లికార్జున్, సుందర్, సతీష్, శాంతకుమార్, రామకృష్ణ, శివరాజ్‌పాటిల్, గుండప్ప, శ్రీనివాస్, నవీన్‌కుమార్, విజయ్‌రామ్, రామ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకుర్ నాగేష్ ఆధ్వర్యంలో..

**సదాశివపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గురువారం నాడు ఢిల్లీలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారంను కలిసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వీరశైల లింగాయత్‌లను ఓబీసీలో చేర్చమని ప్రతిపాదన పెట్టిన చాలా సంవత్సరాలు గడిసి న ఇంకా కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తలేదు అని, ఎలాగైనా ఈ సారి ఓబీసీలో చేర్చే విధంగా చర్యలు తీసుకో వాలని వారు కొరినారు. రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్, ఆత్మకూర్, నాగేష్, రాయి కోడ్ జెడ్పిటీసీ మల్లికార్జన్ పాటిల్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు చౌకంపల్లి శివ కుమార్, మధు శేఖర్, మాజీ ఎంపీపీ శివశంకర్ పాటిల్, సిద్దేశ్వర్, జగదీశ్వర్, రామకృష్ణ పాటిల్ ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ మెయిన్ రోడ్డు పక్కన రైల్వే ట్రాక్ వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కోసం రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికి యువత కోరిక మేరకు శివాజీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశం మేరకు విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్, సీఎం మల్లేష్, శానిటేషన్ సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, మంగలి జగన్, బంటు, నర్సింహా, సుధాకర్, సారగ్ పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి దేవతా స్థిర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న పట్నం మాణిక్యం

## ఘనంగా ఆంజనేయస్వామి స్థిరప్రతిష్ట మహోత్సవం

**కంది, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవతా స్థిర ప్రతిష్ట పూజా మహోత్సవాలు గురువారం ఘనంగా కొనసాగాయి. పూజా కార్యక్రమాలకు డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టివైఎస్ ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రేమానందం, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యువత అధ్యక్షులు సోమశేఖర్



సోమశేఖర్‌కు నియామకపు పత్రం అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** నియోజకవర్గ యువత అధ్యక్షులు సోమశేఖర్‌కు నియామకపు పత్రం అందజేసి శాలువ, పూలమాలలతో సత్కరించిన అనంతరం పలువురు మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ పుష్పనగేష్ కురుమ, చేర్యాల ఆంజనే యులు, రాములు, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తాటిపల్లి పాండు, అడ్వకేట్ బాగన్న, అడ్వకేట్ ఖన్నా, గోకుల్ కృష్ణ, కాలవగడ్డ మల్లయ్య, సంగారెడ్డి బిసి కన్వీనర్ ఇంజనీయర్ రమేష్, అంబారి ఈశ్వరయ్య, రుద్రారం పూర్వ సర్పంచ్ వెంకన్న, మల్లెశం, పెద్దగొల్ల నగేష్, మాజీ డైరెక్టర్ ఉమ్మడి మెదక్ జిల్లా యూత్ అధ్యక్షులు ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ కమీషన్‌కు లింగాయత్‌ల వినతి



వినతి పత్రం అందచేస్తున్న లింగాయత్ సంఘం బాధ్యుల దృశ్యం

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణలోని లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం న్యూ ఢిల్లీలోని జాతీయ బిసి కమీషన్ చైర్మన్‌కు లింగాయత్ సమాజ్ బాధ్యులు వినతి పత్రం అందచేశారు. జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శివకుమార్ పాటిల్ నేతృత్వంలో కమీషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారంను కలిసి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద పాటిల్, రాయికోడ్ జడ్పీటిసి సభ్యులు మల్లికార్జున్‌పాటిల్, వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుఉలు మధు శేఖర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, మునిపల్లి మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు శివశంకర్‌పాటిల్, నాయకులు పల్వట్ల జగదీశ్వర్, సిద్దేశ్వర్, రామకృష్ణ పాటిల్ పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** వృద్ధుడు చాకలి తుల్జయ్య (80) చాయి తాగి వస్తానని ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన మండలంలోని ఈదుపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. తుల్జయ్య కుమారుడు చాకలి పందరి గురువారం అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన తుల్జయ్య బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో టీ తాగొస్తానని ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.

## ఫిబ్రవరి 15 లోపు దరఖాస్తు చేసుకోండి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా ముస్లిం మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో మైనార్టీ గురుకుల పాఠశాలలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేమహిపాల్‌రెడ్డి కోరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ గురుకుల పాఠశాల అడ్మిషన్ల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికల) ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 15వ తేదీలో పు టిఎంఆర్ఈఐఎస్. తెలంగాణ. జివోవి.ఇన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఐదవ తరగతి మైనార్టీలకోసం 6 సీట్లు, నాన్ మైనార్టీల కోసం 20 సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. మొదట దరఖాస్తు చేసుకున్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.



పతాకావిష్కరణలో పాల్గొన్న నాయకులు





పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్న పిఆర్‌టియు నాయకులు



పిఆర్‌టియు అవతరణ దినోత్సవం సందర్భంగా పిఆర్‌టియు జెండాను ఆవిష్కరిస్తున్న పిఆర్‌టియు నాయకులు



మనూర్‌లో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి మున్సిపాలిటి 9,ప్రభాతవార్త:** పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం సంగారెడ్డిలోని, సంఘం కార్యాలయంలో జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 51సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా కార్యాలయంలో సంఘ పతాకావిష్కరణను జిల్లాశాఖ అధ్యక్షులు గుండు లక్ష్మన్, ప్రధానకార్యాదర్శి టి.మదన్‌గోపాల్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్బంగా అధ్యక్ష,ప్రధానకార్యాదర్శులు మాట్లాడుతూ సంఘం సాధించిన విజయాల గురించి వివరించారు. అవిశ్రాంత పోరాటలతోనే హక్కుల సాధన జరిగిందని అన్నారు. సంఘానికి విషిష్ట సేవలు అందించిన విశ్రాంత ఉపాధ్యాయులు షబ్బీర్,శైలజ,కాజా మైనోద్దిన్, మాణయ్య, విజయ్‌కుమార్‌లకు సన్మానించారు. మండల అర్బన్,రూరల్‌శాఖల నాయకులు పి.రామకృష్ణారెడ్డి,హెచ్. శ్రీనివాస్,వెంకటకృష్ణ,విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

### మునిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో..

**మునిపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** టిఎస్‌పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంఆర్‌సి మునిపల్లి వద్ద ఘనంగా టిఎస్‌పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. టిఎస్‌పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మునిపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు టిఎస్‌పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపకులు సామలయాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి, మండల అధ్యక్షులు చంద్రమౌళి పిఆర్‌టియు పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మునిపల్లి మండలంలోని బుదేరా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు బాలమణి, తాటిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందురంగారెడ్డిలకు పిఆర్‌టియు మండలశాఖల పక్షాన సన్మానించడం జరిగిందన్నారు. అనంతరం మల్లికార్జునపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిలందరికీ పరీక్ష ప్యాడ్‌లతో పాటు తదితర సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌లు మాట్లాడుతూ మనం ఈ రోజు ఇలా ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నమంటే సుదీర్ఘకాలం పాటు అవిశ్రాంతంగా చేసిన పోరాటాల ఫలితమే అన్నది అక్షరసత్యం అని తెలిపారు. మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్లతో పాటు జిల్లా నాయకులు రాజేశ్వర్, సుజాఉద్దీన్, మండల నాయకులు సిద్దేశ్వర్, మహేందర్, బాలమణి, కిష్టయ్య, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, పూర్ణిమ, పండురంగారెడ్డి, శ్రీనివాస్, శరణమ్మ, హేమసుందర్ పాల్గొన్నారు.

### అల్లాదుర్గంలో..

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** టిస్ పిఆర్‌టియు అల్లాదుర్గం మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు ఆవతరణ దినోత్సవం గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షులు బి జనార్ధన్ పిఆర్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనార్ధన్, రాంజనాయక్ లు మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం స్థాపించిన శ్యామలయాదగిరి ల జన్మదినాన్ని పిఆర్‌టియు ఆవతరణ దినోత్సవం జరుపుకుం టున్నామని తెలియజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు దనుంజయ, పి కిష్టయ్య, సిహెచ్ సత్యనా రాయణ, ఎం నాగరాజు, డి నాగభూషణం, అలుముద్దిన్, దుర్గా గౌడ్, ఆంజనేయులు, రాజు, నామ్య, రాజకుమా ర్, రమేష్, భాగ్యలక్ష్మి, బిఈశ్వర్, శేంషు పాల్గొన్నారు.

### మనూర్‌లో..

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మనూర్ మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో గురువారం పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. 1971లో సామల యాదగిరి స్థాపించిన పిఆర్‌టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందస్తుగా ఉంటుందని సంఘం బాధ్యులు పేర్కొన్నారు. అంతకు ముందు సంఘం మండల అధ్యక్షులు ప్రసన్నకుమార్ సంఘం జండాను ఆవిష్కరించారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా బాధ్యులు భీమ్ రావు, నర్సప్ప, సలీం, విఠల్‌రెడ్డి, ధన్‌సింగ్, అక్బర్, మండల బాధ్యులు పాండు రంగారెడ్డి, సంగారెడ్డి, రాజ్‌కు మార్, పండరినాథ్, నారా యణ, రాజు, ఉపాధ్యాయులు అంజయ్య, జ్యోతి పాల్గొన్నారు.